"ఎవరికి?"

"డాక్టర్ కుమారికి!"

"డాక్టర్లందరూ అంతేగా..."

"డాక్టర్ కుమారి అందులో స్పెషలిస్ట్ .....మా అక్కయ్యకు సిజేరియన్ చేసేసింది...."

"డెలివరీ కష్టమయితే చేయాలి కదా........."

"అదే నేనూ చెప్పేది తేలిగ్గా డెలివరీ అయేట్టుందని భయపడి డెలివరీ టైమ్ కాకముందే సిజేరియన్ చేసేసింది......."

సురేష్ తృళ్ళిపడ్డాడు.

"ఎందుకిలా చేయటం? స్టాంపులు సేకరించే హాబీలా సిజేరియన్ చేయటం హాబీయా?"

"కాదు .....సిజేరియన్ కయితే పదిహేను వందలు ఫీజ్ ముడుతుంది కదా....."

"మైగాడ్ ......" అంది నటాషా.

"అందరికీ అంతే ! కేస్ కాంప్లికేట్ అయేట్లుంది అని అబద్ధం చెప్పి సిజేరియన్ చేసేస్తుంది. కేవలం సిజేరియన్‌ల మీదే ఎనిమిది లక్షలు సంపాదించి మారేడ్‌పల్లిలో కట్టించిందట"

"దాని పేరు సీజర్ నివాస్ అని పెట్టి వుంటుంది"

ఓ నర్స్ హడావుడిగా వచ్చిందక్కడికి "సురేష్ ఎవరు?"

"నేనే" లేచి నిలబడ్డాడు సురేష్.

ఆమె ఆశ్చర్యంగా మరోసారి తన చేతిలోని పేపర్ చూసుకుంది. "ట్రీట్ మెంట్ ఎవరికి?"

"ఇదిగో ! ఈమె నటాషా"

"కరెక్ట్ ....మన మిసెస్"

ఆమె నటాషా మెడ వేపూ, కాళ్ళవేళ్ళ వేపూ చూసింది.

"మీ మిసెసా?"

"అవును! అంటే నేనామె భర్తను" చిరునవ్వుతో అన్నాడు.

"నాతో రండి"

ఇద్దరు లోపలి గదుల్లోకి నడిచారు.

ఓ చీకటిగా వున్న రూమ్‌లో ఆగిందామె.

"ఈ బెడ్ మీద పడుకోండి"

"ఇద్దరమూనా?"

ఆమె గట్టిగా నవ్వేసింది "అలా ఆత్రుత పడే  ఈ గొడవ నెత్తి మీదకు తెచ్చుకున్నారు. మీరు బయట విజిటర్స్ రూమ్‌లో"

ఆమె వెళ్ళిపోయింది.

"సురేష్ " మంచం మీద కూర్చుంటూ పిలిచింది నటాషా.

"ఎస్ బేబీ!"

"నాకెందుకో భయంగా  వుంది"

"ఏదయినా ఫస్ట్ టైమ్ అంతే "

"నువ్వప్పుడే వెళ్ళిపోవద్దు."

"ఓ కె!  డోంట్‌వర్రీ ఇక్కడే వుంటాను.  వాళ్ళు వెళ్ళగొట్టే వరకూ"

నటాషా సన్నగా వణుకుతోంది.

ముఖంలో , కళ్ళల్లో భయం స్పష్టంగా కనబడుతోంది.  సురేష్ ఆమె పెదాల మీద ముద్దు పెట్టుకున్నాడు   చల్లగా, ఐస్‌లా వున్నాయవి .

"హలో నటాషా"

"ఊ"

"చీరప్ మాన్ ! నవ్వు!  అలా భయపడకూడదు.  అన్ని వందల మంది ఎదురుగ్గా డాన్స్ చేసి నిషా ఎక్కించే క్యాబరే గాళ్స్ అలా భయపడతారా ఎక్కడయినా
కమాన్ చీరప్"

నటాషా బేలగా చూసిందతని వేపు.

"ఇప్పుడే కాదు....చిన్నప్పటినుంచి నాకు ఇంజక్షనంటే భయం."

అతనికి జాలివేసింది          "ఆల్ రైట్....... నీ  భయం పోగొడతానుండు ఆ రోజు మనం సైన్స్ టీచర్ రానిరోజు గుర్తుందా....వన్.....టూ........త్రీ..........."

నటాషా చిన్నగా నవ్వింది  "పిచ్చి పనులు......"

"ఇంకోసారి...మన క్లాస్ వాళ్ళందరినీ ఇంగ్లీష్ సినిమాలకు తీసుకెళ్ళిన రోజున..... మనిద్దరం డబ్బులేక స్కూల్లోనే వుండిపోయాం గుర్తుందా.....అప్పుడు స్కూల్  గార్డెన్‌లో తేడాలు తెలుసుకుంటూంటే..... "

నటాషాలో టెన్షన్ పూర్తిగా పోయింది.  కిలకిల నవ్వేయసాగింది .

"తోటమాలి వచ్చి పట్టుకునేసరికి నువ్ పరుగెత్తటం బాగా గుర్తుంది.  అబ్బ...అంత నవ్వు నేను జన్మలో నవ్వలేదు" అందామె మళ్ళీ తలుచుకుని తలుచుకుని నవ్వుతూ.

"వాడికి దొరికితే హెడ్మాష్టర్ దగ్గరకు లాక్కెళ్తాడని కదా మరి....అందుకని....... నిక్కరు ఓ చేత్తో పట్టుకుని......."

ఇద్దరూ నవ్వేశారు. "ఆర్ యూ ఆల్ రైట్"

"ఓ .కె!" అంది నటాషా. "డాక్టర్‌తో పొరబాటున మనం భార్యాభర్తలు కాదని చెప్పావంటే కొంప మునుగుతుంది"

"ఫీజ్ పెరిగిపోతుంది"

"చెప్పనులే"

డాక్టర్ వచ్చింది స్టెతస్కోప్ మెడలో వేసుకుని, ఆమె వెనుకే నర్స్.

"ఓ.కె ! ముందిదే చేస్తాను" అందామె నర్స్‌తో.

"మీరు బయట కూర్చోండి" అందామె.

సురేష్ బయటికొచ్చి కూర్చున్నాడు. ఆ యువతి అక్కడే కూర్చుని వుంది.

"అయిపోయిందా?" అడిగింది కుతూహలంగా.

"ఇంకా లేదు"

"ఐ హేట్ దిస్ నాన్సెన్స్" అందామె హఠాత్తుగా.

"ఉచ్ నాన్సెన్స్ ?" ఆశ్చర్యంతో అడిగాడు సురేష్.

"ఇదే పనిష్మెంట్ గాళ్స్‌కి రావటం .......మగాడికే ప్రాబ్లమూ వుండదు"

"మరి లేబర్ సంగతీ?" సీరియస్‌గా అడిగాడు సురేష్.

ఆమె కోపంగా చూసింది "నథింగ్ బట్ మేల్ చవనిజమ్".

"వాడూ యూ మీన్? మా సిస్టర్ డెలివరీకి వచ్చింది. ఎలాగు డాక్టర్ సిజేరియన్ చేయకుండా వదలదని మా బావ సిద్ధాంతి దగ్గరకెళ్ళాడు"

"ఎందుకు?"

"సిజేరియన్ అన్నాక ఎలాగూ మనక్కావలసిన సమయంలో డాక్టర్ ఆపరేట్ చేస్తాడు- అప్పుడు పాపాయి పుడుతుంది. ఆ పాపాయి అద్భుత నక్షత్రాలలో పుడుతుంది. గనుక బ్రహ్మాండమయిన తెలివితేటలు, అదృష్టం అబ్బి డాక్టర్ కోర్స్‌లో సీట్ దొరికి గైనకాలజీ చదివి మళ్ళీ సిజేరియన్‌లు వద్దన్నా చేసేస్తూ సీజర్ నివాస్ బిల్డింగ్‌లు కడుతూ."

ఆమె నవ్వేసింది.

"మీరు ఫన్నీగా మాట్లాడతారు."

"అడ్రసిస్తాను.....ఫన్ కావల్సినప్పుడు మీరు కాంటాక్టు చేయవచ్చు"

"అవసరం లేదు" కఠినంగా అందామె.

సురేష్ లేచి మళ్ళీ నటాషా రూమ్ బయటికొచ్చి నిలబడ్డాడు.

నర్స్ బయటికొస్తూ అతన్ని చూసింది.

"బయట విజటర్స్ రూమ్‌లో వుండమన్నాను కదా"

"మా మిసెస్‌కెలా వుందో కనుక్కుందామని......"

"అబద్ధాలు చెప్పకండి"

సురేష్ వులిక్కిపడ్డాడు.

"అబద్ధాలేమిటి?"

"ఆమె మీ మిసెసా?"

"మిసెస్ అంటే అవును! నా మిసెసే ప్రస్తుతానికి. ఎందుకలా అడిగారు?"

ఆమె నవ్వాపుకుంటూ మాట్లాడింది

"మీ ఇద్దరూ మాట్లాడుకున్న మాటలన్నీ నేను అవతలి గదిలో నుంచి విన్నాను."

"మైగాడ్! అన్నీనా?"

"ఓ ఎస్!"

"అంటే?"

"అవును! మీ సైన్స్ టీచర్ రాని రోజున మీ వన్-టూ-త్రీ?"

సురేష్ ఖర్చీఫ్‌తో ముఖం తుడుచుకున్నాడు.

"సిస్టర్! మీరు సహాయం చేస్తారా?"

"ఏమిటది?"

"దయచేసి విషయం డాక్టర్‌కి చెప్పకండి-ఫీజ్ లాగేస్తుంది."

"నేనెందుకు చెప్తాను? అయినా డాక్టర్‌కి తెలియకేం కాదు. అన్నీ ఇలాంటి కేసులే వస్తూంటాయ్. అందరూ తన భార్య అనే చెప్పి తీసుకొస్తూంటారు- ఆపరేషన్ అయితేనేగాని యిద్దరూ చెరో ఆటోలో యింటికెళ్ళే భార్యా భర్తలే అందరూ".

సురేష్ కూడా నవ్వేశాడు.

"నిజంగా మీరు ట్రెమండస్ సర్వీస్ చేస్తున్నారు. ఈ సారి నోబుల్‌ప్రైజ్ మీకే రావాలని నేను...."

బయటకు నడవబోయి ఆగాడతను.

"అన్నట్లు మీరు ఆ మాటలు కూడా విన్నారా?"

"ఏమిటవి?" నవ్వుతూ అడిగిందామె.

"అదే- నేనూ, నటాషా మా స్కూలు గార్డెన్‌లో....."

"అవును. మీరు జారిపోయే నిక్కరు పట్టుకుని తోటమాలికి దొరకుండా పరిగెడుతూ-"

సురేష్ నవ్వాడు " ఆ నిక్కరు యిప్పటికి వుంది. చూస్తారా?"

"అక్కర్లేదు" సీరియస్ అయిపోయిందామె.

డాక్టర్ బయటి కొచ్చింది.

"ఇదిగో ఈ కాప్సూల్స్ వాడండి" సురేష్ చేతిలో కాగితం పెట్టింది.

"థాంక్‌యూ డాక్టర్!"

"వెల్‌కమ్"

"ఈసారి మనకు పాప తప్పదు."

ఆమె ఆశ్చర్యపోయింది.

"అంటే అదే- ఈ సారి నటాషాకి సిజేరియన్ మీరే చేద్దురుగాని! రేపే కృషి మొదలు."

ఆమెకు అతని మాటలు నచ్చినట్లులేదు.

"ఆల్‌రైట్!" అంది యింక వెళ్ళమన్నట్లు.

"సీజర్ నివాస్‌కి యింకో అంతస్తు వేద్దాం."

ఆమె వెళ్లిపోతోంది.

సురేష్ గదిలోకి పరుగెత్తాడు.

నటాషా దుప్పటిలో నుంచి అతన్ని చూసి నీరసంగా నవ్వింది.

"హాయ్ డియర్! ఆర్ యూ ఓకే?"

"ఊఁ"

"భయంగా వుందా యింక?"

"ఊఁహూ"

"ఆటో తీసుకురానా?"

"ఊఁ"

ఇద్దరూ ఆటోలో హోటల్ రూమ్‌కి చేరుకున్నారు.

నటాషా బెడ్ మీద పడుకుంది.

రాజ్యలక్ష్మి అతన్ని చూసి నవ్వింది.

"చిన్నప్పుడు మీరు బాయ్స్ స్కౌట్‌లో వుండేవారా?"

"అవును! చాలామంది ఆడపిల్లలను రోడ్డు దాటించాను. బైదిబై యిప్పుడు మీరు ఏదైనా రోడ్డు దాటాలనుకుంటే...."

"థాంక్స్ సురేష్ " అంది నటాషా

"వెల్‌కమ్ డియర్! వెల్‌కమ్" అన్నాడు సురేష్ .

రాజ్యలక్ష్మి అతనితోపాటు బయట వరకూ వచ్చింది "మళ్ళీ ఎప్పుడు?"

సురేష్ అదిరిపడ్డాడు.

"ఏమిటి మళ్ళీ?"

"అదే-"

"బెటర్ లక్ నెక్ట్స్ బర్త్."

"బెట్ కడదామా?"

"ఈ బర్త్‌లోనే పాజిబుల్ అని."

"బెట్" అనేసి సురేష్ లిఫ్టు దగ్గరకు పరుగెత్తాడు.

*    *    *    *    *

ప్రత్యూష చిరునవ్వు నవ్వింది సురేష్‌ని చూసి.

"మీ కోసమే ఎదురుచూస్తున్నాను రోజూ" అందామె.

"ఇంక వెళ్దామా మరి?" అడిగాడు సురేష్ .

ఆమె విస్మయంతో చూసింది "ఎక్కడికి?"

"ఎక్కడికయినా సరే! లైబ్రరీలో అందరి ఎదురుగా కుదరదు కదా" ఆమె కెదురుగా కూర్చుంటూ ఆడిగాడు.

ఆమె చిరుకోపంతో చూసింది.

"నా మ్యారేజ్ ఫిక్సయింది. మీకు ఇన్విటేషన్ యిద్దామని..."

"ఓ! అదా! మై హర్టీ కండోలెన్సెస్."

"అదేమిటి?"

"కొన్ని రోజులపాటు చాకిరీ చేయాలి కదా! అన్నట్లు పెళ్లి చేసుకునేవారికోసం నేనో కోర్స్ ప్రారంభించాను- చేరతారా?"

"ఏం కోర్సది?" నవ్వుతూ అడిగి చప్పున తనే అడ్డుపడింది-"వద్దులేండి! నాకు తెలుసు."

"మరీ మీ చేతిలో పోలీస్ గీత సంగతేమిటి?"

"నాకు విసుగు పుట్టింది. మా ఫ్రెండ్ వైశాలిరెడ్డి సెలక్టయే సరికి."